# ఆత్మకూరు కైఫియతు



శివుని చంద్రశేఖరరెడ్డి B.Tech

# ఆత్మకూరు కైఫియతు



శివుని చంద్రశేఖరరెడ్డి B.Tech

# ATMAKURU KAIFIYATU

Sivuni Chandra Sekhar Reddy

*First Edition* : August 19, 2013

*Cover Design :*
A. GIRIDHAR

*Published by*
**SIVUNI CHANDRA SEKHAR**
Brahmana Street, Atmakur
Nellore Dt., A.P.
e_mail : sivuni116@gmail.com

*For Copies*
**Navodaya Publishers**
Karl Marx Road, Vijayawada - 2 Ph. 0866 2573500
**Navodaya Book House**
Kachiguda, Hyderabad
**Venkatrama & Co.**
Nellore Trunk Road

*e book : www.kinige.com*

*Printed at*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849



**₹ : 100**

గమనిక : గ్రంథకర్త మరియు ప్రచురణకర్తల అనుమతి లేకుండా
ఈ ప్రచురణలోని ఏ భాగమూ కూడా ఏ విధంగానూ అంటే ఎలక్ట్రానిక్
రికార్డింగ్, ఫొటో కాపీయింగ్ పద్ధతుల్లో పునర్ముద్రణ చేయరాదు

# కృతజ్ఞతలు

సత్రం సెంటర్‌పై డాక్యుమెంటరీ తియ్యాలనుకుంటున్నా ?

తియ్యి శాకరా.

డి.వి.డి లు చూసేందుకు ప్లేయర్స్ లేవు. చిన్న బుక్కు రాయాలనుకుంటున్నా?

రాయి శాకరా.

సత్రం సెంటర్‌పై కాదు. ఆత్మకూరుపై బుక్కు రాస్తా?

సత్రం సెంటర్‌లో వేప చెట్టు క్రింద కూర్చుని
రాయి శాకరా అన్న
చెర్లో శీనయ్యకు .........
చెప్పగానే
చంద్రశేఖర్ తొందరపడకు.
లేటయినా బాగా రాయి అని
డి.డి.కోశాంబి బుక్కు చదివించి
తనకున్న అవగాహనని
గంటల పాటు చెప్పిన
పులిమి శేషారెడ్డి గారికి........
నా బాల్యమిత్రుడు డేగా శ్రీధర్
రిటైర్డ్ సోషల్ మాష్టరు ని కలుపగా
ఇవేనయ్యా నా దగ్గర ఉన్న వివరాలు
నీవన్నా రాయవయ్యా చదువుతాను .. అన్న
వాసిపల్లి ప్రకాశ్ రెడ్డి గారికి .........
ఊరి గురించి ఎన్నో వివరాలను

పూస గుచ్చినట్లు చెప్పిన
ఉల్సా క్రిష్ణమూర్తి గారికి ........
రాసిన తర్వాత
వివరాలు కలుపుతూ,
ఎన్ని మార్లు రీ రైట్ చేసినా
ఓపిగ్గా ప్రూఫులు దిద్దుతూ
మరింత సమగ్రం చేసిన
రిటైర్డ్ హెడ్ మాస్టర్ శేషారెడ్డి గారికి
కృతజ్ఞతా పూర్వకంగా
చేతులు జోడిస్తున్నాను.

శివుని చంద్రశేఖర్ రెడ్డి

# ముందుమాట

ప్రకృతిలో
లోపరహితమైంది లేనే లేదు.
లోపమే
వైవిధ్యానికి హేతువయింది.
నా ఈ ప్రయత్నము
ప్రకృతి నియమానికి అతీతం కాదు.
ఆంధ్ర ప్రదేశ్‌లో
నెల్లూరు జిల్లాలోని
ఆత్మకూరు
స్థానిక చరిత్రలో..
బ్రిటిషర్స్ నుంచి చరిత్ర రికార్డు అయిఉంది.
దానికి ముందు శాసనాలు 9 వ శతాబ్దం వరకు ఉన్నాయి.
దీనికి ముందు బోయకొట్టాల శాసనమూ ఉంది.
అంతకన్నా ముందు శాసనాలు లేవు.
తెలుగు లిపీ లేదు.
కేవలం స్థానిక వివరాలను
పరిశీలన చేస్తూ
చరిత్రను ట్రేసు చేయడం జరిగింది.
ఆ ప్రయత్నంలో దొర్లిన తప్పులు....
ఊరిలో ఎందరినో
ఊరి గురించి వివరాలు అడిగాను.
అందరూ మనసు విప్పి మాట కలిపారు.

వైశ్యులు ఉదాసీనంగా ఉండిపోయారు.
కాని 1960 కి ముందు శతాబ్దం పాటు

ఊరిలో వారి తిరుగులేని ప్రాముఖ్యతా వివరాలు........
వారికి ముందు
నవాబుల హవా ఉంది.
వారి బోగట్టా,
వైశ్యుల వివరాలు,
దిద్దిన, నా లోపాలు
కలుపుకొన్న
సమగ్ర ప్రయత్నాన్ని
ఆహ్వానిస్తూ .....

**- శివుని చంద్రశేఖర్ రెడ్డి**
19.08.2013

# సూచిక


| | | |
|---|---|---|
| 1. | కైఫియతు | 11 |
| 2. | 1st U –TURN | 13 |
| 3. | 2nd U –TURN | 19 |
| 4. | 3rd U –TURN | 29 |
| 5. | 4th U –TURN | 127 |
| 6. | మ్యాథమ్యాటికల్ ప్రెడిక్షన్ | 133 |
| 7. | నా ఊరి సోయగం | 134 |
| 8. | ఆత్మూరి శాసనములు | 135 |
| 9. | ఆత్మూరి ఆల్ఫాబేట్స్ దొరికిన పుస్తకాలు | 141 |
| 10. | ఆత్మకూరు ఆచూకీలు చెప్పిన గౌరవనీయులు | 142 |
| 11. | ఫేర్‌వెల్ వర్డ్స్ | 143 |
| 12. | ఆత్మకూరు భౌగోళిక పటం 1,2 | 144 |

# కైఫియతు

ప్రకృతి–పురుషుల సమాగమం ఒక పుట్టుక
నేల–విత్తు సమాగమం ఒక పుట్టుక
మానవులు–మౌలిక వనరుల సమాగమంతో ఒక ఊరు ఉద్భవిస్తుంది
ఆ ఊరి ఉత్థాన పతనాల్ని- ఆధ్యాత్మిక, ఆర్థిక, రాజకీయ,
భౌగోళిక అంశాలు శాసిస్తాయి
ప్రతి ఊరు తన ప్రత్యేక అంశాలతో శ్వాసిస్తూ వుంటుంది.
ఆ వివరాలను సేకరించి పంపమని జిటి మెకంజీ అనే బ్రిటిష్
కల్నల్ ఊరూరి కరణం, మునుసబులకు ఆదేశాలు జారీ చేశారు.
మెకంజీ మరో ఇద్దరు నెల్లూరీయులు త్రయం,
వచ్చిన అన్నింటిని ఒక చోట చేర్చి
'కైఫియత్తులు' అన్నారు.
తరువాత అవి "మెకంజీ కైఫియత్తులు" గా, చరిత్రకు
మూలాధారాలుగా వాసికెక్కాయి.
వీటిలో కొన్నింటిని నేడు టౌన్ హాలు లైబ్రరిలో చూడగలం.
ఒక ఊరు పుట్టుపుర్వోత్తరాలు తరం నుంచి తరంకి అనుశ్రుతంగా
వస్తూ వచ్చిన వివరాల సమాహారం ఆ ఊరి కైఫియత్తు అవుతుంది.
ఆత్మకూరు బోగట్టా "ఆత్మకూరు కైఫియతు"
ఏ అవసరం ఆత్మకూరు పుట్టుకకు దారి తీసింది?
ఏ అవకాశాలు ఆత్మకూరు ఎదుగుదలకు దోహదపడ్డాయి?

శివుని చంద్రశేఖర్ రెడ్డి

ఏ ఆధ్యాత్మిక కారణాలు,

ఏ ఆర్థిక కారణాలు

ఏ రాజకీయ కారణాలు

ఏ భౌగోళిక కారణాలు

ఊరి వృద్ధికి ప్రేరకాలు అయ్యాయి?

ఉత్ప్రేరకాలయ్యాయి??

పై ప్రశ్నార్థకాల చేదనలో, విశ్లేషణలో

ఒక నిగూఢం తన రహస్యం విప్పుకుంది.

ఆత్మకూరు దశ, దిశలను ఆసాంతం 180 డిగ్రీలు మార్చి అంటే

U-Turn ఇచ్చిన శక్తులు నాలుగే నాలుగు.

అవే ఒక ట్రైబల్ గూడెంగా ఉన్న ఆత్మకూరును

నేటి మున్సిపాలిటీగా ఎవాల్వ్ చేశాయి.

ఆ నాలుగు U-Turns గురించి,

ఆసాంతం 180 డిగ్రీలు తిప్పిన ఆ శక్తుల గురించి,

వాటి నేపథ్యాల గురించి,

U-Turn తర్వాత పుటమరిల్లిన మార్పులు, చేర్పులు,

తద్వారా ఇక్కడ ప్రజల మౌలిక జీవనంలో కలిగిన అప్‌డేట్స్,

ఎవాల్వ్ అయిన నాగరికత -

వెరసి

"ఆత్మకూరు కైఫియతు"

పర్షియన్‌లో కైఫియతు అంటే 'గ్రామచరిత్ర'.

**NOTE:** 'ఆత్మూరి సహజ పరిణామక్రమంలో విప్లవాత్మకంగా

సంభవించిన మార్పు' అనే అర్థంతో

U-Turn ని రచయిత ఉపయోగించాడు.

# 1$^{st}$ U- TURN



**బుద్ధం శరణం గఛ్చామి**

**ధర్మం శరణం గఛ్చామి**

**సంఘం శరణం గఛ్చామి**

ఆధ్యాత్మిక శక్తులు ఆత్మకూరుకు 1st U- TURN ని ప్రసాదించాయి.

హైందవ వాంగ్మయంలో ఆదిబిక్షువు పరమ శివుడు.

కాని ఆత్మకూరుకు ఆదిబిక్షువులు బౌద్ద-జైనబిక్షువులు.

వారేతొలి 1st U- TURN ప్రధాతలు.

నాగరికతను తొలకరిగా వెంటబెట్టుకొచ్చారు.

నాగలిని రైతుకు పరచయం చేశారు.

ఋతుగమనాన్ని వర్షం పోకడల్ని గుణించారు.

వర్షం పడ్డాక పరుగులెత్తకుండా, పడక ముందే నాగలి, విత్తుతో సమాయత్తమవడం సంఘానికి అలవాటుగా మార్చారు.

పరిపరివిధాలుగా ఆత్మకూరుని ఆనాటికి అప్‌డేట్ చేశారు

సంఘం శరణం గఛ్ఛామి

ధర్మం శరణం గఛ్ఛామి

బుద్ధం శరణం గఛ్ఛామి

✻ ✻ ✻

ఆదిమానవుడు నేటి మానవునిగా పరిణామం చెందిన ప్రస్థానాన్ని ఈ క్రింది దశలుగా సూచించారు-

రాయి ఆయుధంగా మలచుకోవటం

కంచుని ఆయుధంగా విస్తృత పరుచుకోవటం

ఇనుమును ఆయుధంగా ఆధునీకరించుకోవటం

కంప్యూటర్‌ని సృజించుకోవటం

పై పరిణామ దశలలో అతను తన తోటి ప్రాణులను, పరిసరాలను, ప్రకృతిని అధిగమిస్తూ నేటికి సాగివచ్చాడు.

ఈ దశలనే రాతియుగం

కంచుయుగం

ఇనుపయుగం

కంప్యూటర్‌యుగం అన్నారు.

ఆదిమానవుడు తోటి జంతుజాలం నుంచి ప్రాణ రక్షణకు ఆయుధం పూనాడు.

తొలి ఆయుధం ఎముకో, కర్రో, మట్టిబెడ్డో అయినా తర్వాత తర్వాత ఆయుధమే అతన్ని విశ్వవిజేతగా నిలిపింది.

అతని చేతిలో ఆయుధం రాయి నుంచి కంచు నుంచి ఇనుము నుంచి కంప్యూటర్‌గా ఎవాల్వ్ అయినది.

మానవుడు ఆయుధాన్ని వృద్ధి చేస్తే

ఆ ఆయుధమే మానవుడ్ని అభివృద్ధి పరచింది.

అతని పరిణామక్రమానికి ఆయుధం మూలాధార చక్రమైంది.

దీన్ని సూచిస్తు ఈతని అభివృద్ధి దశలకు ఆయుధ మూలాన్నే సంకేతాలుగా చేశారు.

అన్ని యుగ దశలు అన్ని దేశాలలోను, అన్ని ప్రాంతాలలోను ఒకే కాలంలో, ఒకే విధంగా లేనే లేవు.

ఒక దేశంలో ఇనుప ఆయుధాలను వాడుతుంటే మరో ప్రాంతంలో కంచు, రాయి ఆయుధాల ను వాడుతుండేవారు.

ఈ వ్యత్యాసమే ప్రపంచంలోని వేరువేరు ప్రాంతాల ఎదుగుదల, ఆ ఎదుగుదలకు మూలాధారమైన ఆయుధం ఇచ్చిన ఆధిక్యతలు, అనాదినుంచి నేటికి వేరువేరుగా సాగుతూనే వున్నాయి.

పై కారణాల వలన -

క్రీ॥పూ॥ సింధు నాగరికత ఎంతో ఉచ్ఛస్థితిలో ఉన్ననూ, ఆత్మకూరు పరిసర ప్రాంతాలు రాతి యుగంలోనే వున్నాయి.

ఆ పరిణామక్రమములో ఆత్మకూరు కొండపాదంలోకి వలసలు వచ్చారు.

కలువాయి, సోమశిల రోడ్డు దగ్గర దొరికిన అవశేషాలలో రాతియుగంనాటి పనిముట్లు బయట పడ్డాయని నల్లపురెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి (అప్పటి జిల్లా పరిషత్తు అధ్యక్షులు ) సంపాదకత్వంలో వెలువడిన “ సింహపురి మండల సర్వస్వం1963”లో పేర్కొన్నారు..

రాతి పనిముట్లు నేర్చాక,   తోటి జీవరాసుల నుంచి ఆత్మ రక్షణకు ఎదిగాక, ఆదిమానవులు కొండ గుహల నుంచి కొండ పాదాలలోకి తమ ఆవాసాలను మార్చు కున్నారని డి.డి. కోశాంబి సహేతుక వివరణ ఇచ్చారు.

అలా ఆత్మకూరు కొండ పాదంలో జనావాసాలు ఏర్పడ్డాయి.

ఇదొక ట్రైబల్ గూడెం.

బయటి ప్రపంచంతో సంబంధాలు ఉన్నప్పుడు మనల్ని, మన ఊరిని గుర్తించడానికి పేరు అవసరం.

సంబంధాలు లేని కారణంగా పేరు అవసరం పడి ఉండదు.

క్రీ॥పూ॥ అశోకుడు బౌద్ధం తీసుకున్నాక బిక్షువులు దక్షిణా పథంలోకి వచ్చారు.
వారు పల్లవోలు మీదుగా ఆత్మకూరుకు సాగివచ్చారు.
బిక్షువుల రూపం, బిక్షాటనలు వారిని జనులకు దగ్గర చేసాయి.
వైద్యంతో ప్రజలకు దగ్గర అయ్యారు.
గంగా తీర వ్యవసాయ తీరుతెన్నులను పరిచయం చేశారు.
ముఖ్యంగా అదును-నాగలి-విత్తులు.
ఋతు క్రమాలను గుణించి వర్షం రాకపోకడలను గుర్తించి, వారి అవసరాలను తీర్చారు.
సంఘాన్ని బౌద్దీకరించారు.
బహుశా ఈ ప్రాంత తొలి నివాసులు శుద్ద బౌద్దులు కావడానికి అవకాశాలు అత్యధికం.
తరువాత జైనులు వచ్చారు.
అప్పటి వరకు శిష్యులు జనావాసాలకు పురాలు, ఊర్లు అని పేర్లు పెట్టడం రివాజు
వ్యవసాయం, బౌద్ధం, జైనం సమాంతరంగా ఎదిగాయి.
వ్యవసాయం కోసం నీటి వనరులున్నా ఏరు, నదీ పరీవాహక ప్రాంతాలలో కొత్త జావాసాలు  ఏర్పడ్డాయి.
అప్పటికే ప్రాభవంలో ఉన్న జైనులు వాటికి పాడు, పల్లె అని నామకరణం చేశారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2130**

* * *